మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 41
పేజీలు : 3

బుధవారం
27.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## ‘ఇండియా’ కూటమిలో...

# లేని వాళ్లూ మద్దతు

## ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి



- అమిత్ షా కామెంట్‌పై చర్చ సాగదీయదల్చుకోలేదు

**టి మీడియా,ఆగస్ట్ 26,ఢిల్లీ బ్యూరో:**ఇండియా కూటమిలో లేని వ్యక్తులూ తనకు మద్దతిచ్చేందుకు ముందుకొస్తున్నారని, వాళ్లందరికీ కృతజ్ఞుడిగా ఉంటానని విపక్షం తరఫు ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జిస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అన్నారు. యోగ్యత, విలువల ప్రాతిపదికన పార్టీలకు అతీతంగా తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని పార్లమెంటు ఉభయ సభల ఎంపీలను ఆయన కోరారు. దేశంలోని విపక్ష కూటమి ప్రగాఢ విశ్వాసంతో తనకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చిందన్నారు.అయితే అఖిలేశ్ యాదవ్ సహకారం లేకుండా ఈ ఛాన్స్ వచ్చేదే కాదని బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉత్తర్?ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో ఉన్న సమాజ్‌వాదీ పార్టీ ప్రధాన కార్యాలయంలో అఖిలేశ్, కాంగ్రెస్ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో లేని వ్యక్తులూ తనకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్న బి.సుదర్శన్ రెడ్డి, వారి పేర్లను వెల్లడించలేదు. ఇటీవలే తాను దిల్లీలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను, చెన్నైలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌ను కలిసినట్లు తెలిపారు.

**అమిత్‌షా కామెంట్‌పై ఏం చెప్పాలో ఇప్పటికే చెప్పాను!**

తాను మావోయిజానికి మద్దతు తెలిపానంటూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ఆరోపణపై చర్చను పెంచాలనే ఆలోచన లేదని బి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేసేందుకు అధికార పక్షం వాళ్లు యత్నిస్తున్నారన్నారు. అమిత్‌షా కామెంట్‌పై ఏం చెప్పాలో ఇప్పటికే చెప్పానని, తన స్పందన ఈ రోజు అన్ని పత్రికల్లో ప్రచురితం కూడా అయిందని ఆయన గుర్తుచేశారు. దానిపైనే ఇంకేదో చెప్పి చర్చను సాగదీయాలని తాను భావించడం లేదన్నారు. ఉప రాష్ట్రపతి పదవికి రాజకీయాలతో సంబంధం లేదని, అందుకే తాను రాజకీయ అంశాలపై మాట్లాడదల్చుకోలేదని బి. సుదర్శన్ రెడ్డి తేల్చిచెప్పారు. గతంలో ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన మహానుభావుల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ జాకిర్ హుసేన్, డాక్టర్ కేఆర్ నారాయణన్, హమీద్ అన్సారీ ఉన్నారని తెలిపారు. అలాంటి మహా మనుషులు అలంకరించిన గొప్ప పదవి కోసం పోటీపడే అవకాశాన్ని తనకు ఇచ్చినందుకు విపక్ష పార్టీలకు కృతజ్ఞుడిగా ఉంటానన్నారు.

**నేను దక్షిణ భారతీయుడిని- హిందీలో ప్రసంగించడం నేర్చుకోలేదు!**

ఇప్పటికే చాలామంది ఎంపీలతో మాట్లాడానని బి. సుదర్శన్ రెడ్డి చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ఎంపీల మద్దతును కోరేందుకే లఖ్‌నవూకు వచ్చానన్నారు. తనకు ఉప రాష్ట్రపతి పదవి లభిస్తే రాజ్యాంగ విలువల ప్రకారం బాధ్యతాయుతంగా నడుచుకుంటానని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్‌ల నుంచి తాను చాలా నేర్చుకున్నట్లు తెలిపారు. తాను దక్షిణ భారతీయుడిని అయినందున, హిందీలో ఎలా ప్రసంగించాలో ఎన్నడూ సరిగ్గా నేర్చుకోలేదన్నారు. ఉత్తర్?ప్రదేశ్, బిహార్, హిమాచల్ ప్రదేశ్‌లకు వెళ్లినప్పుడల్లా తాను హిందీలో మాట్లాడేందుకు ట్రై చేసే వాడినని ఆయన చెప్పారు. కాగా, బి. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాలో 2011 జులైలో రిటైర్ అయ్యారు.

**సుదర్శన్ రెడ్డి గురించి అమిత్‌షా ఏమన్నారు?**

“విపక్ష కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి గతంలో మావోయిజానికి సాయం చేశారు. సల్వా జుడుంపై ఆయనే తీర్పు ఇచ్చారు. ఒకవేళ ఆనాడు ఆ తీర్పును సుదర్శన్ రెడ్డి ఇవ్వకపోయి ఉంటే, 2020 నాటికే దేశంలో మావోయిజం అంతమై ఉండేది. మావోయిస్టు సైద్ధాంతిక భావజాలంతో ప్రభావితమైనందు వల్లే సల్వా జుడుం తీర్పును ఆ విధంగా సుదర్శన్ రెడ్డి ఇచ్చారు” అని శుక్రవారం రోజు కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు.

**అమిత్‌షా ఆరోపణపై సుదర్శన్ రెడ్డి స్పందన ఇదీ!**

“కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ఆరోపణపై నేను స్పందించాలని భావించట్లేదు. ఆనాడు నేను ఇచ్చిన తీర్పు నాది కాదు. అది సుప్రీంకోర్టు తీర్పు. ఆ తీర్పు కాపీని పూర్తిగా చదివాక అమిత్ షా మాట్లాడి ఉంటే బాగుండేది” అని విపక్ష కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి శనివారం రోజు స్పందించారు.

**2011లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఏమిటి?**

మావోయిస్టులపై పోరాటం కోసం ఛత్తీస్‌గఢ్ గిరిజన యువతను స్పెషల్ పోలీసు అధికారులుగా నియమించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాయుధ సంస్థే ‘సల్వా జుడుం’. దీనిపై 2011 సంవత్సరం జులై 5న నాటి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్. ఎస్ నిజ్జర్‌లతో కూడిన ధర్మాసనం సంచలన తీర్పు ఇచ్చింది. సల్వా జుడుం అనే సాయుధ సంస్థ చట్ట వ్యతిరేకమైందని, దాన్ని నిర్వహించడం రాజ్యాంగ వ్యతిరేకమని ధర్మాసనం స్పష్టం చేసింది. దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం ఆపాలని ఆదేశించింది.

## పంచాయతీ ఎన్నికలకు

# రంగం సిద్ధం




### ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్

**టి మీడియా,ఆగస్ట్ 26, హైదరాబాద్ బ్యూరో :**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిపై చేసిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది.ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని తెలిపింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ కొంతకాలంగా క్రితం పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.2024 జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు వెలువరించింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అయితే దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళుతుందనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది.

## బియ్యం పంపిణీ

# బహిష్కరిస్తాం

### రేషన్ డీలర్ల హెచ్చరిక



**టి మీడియా,ఆగస్ట్ 26, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో చౌక ధరల దుకాణాల డీలర్లు ఆందోళనబాట పట్టారు. ఈనెల 31లోగా తమకు కమిషన్ బకాయిలు చెల్లించని పక్షంలో సన్నబియ్యం పంపిణీ బహిష్కరిస్తామని హెచ్చరించారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్లకు, డీసీఓలు, ఆర్‌డీవోలకు వినతిపత్రాలు సమర్పించారు. వర్షకాలం నేపథ్యంలో జూన్‌లో మూడు నెలలు కలిపి ఒకేసారి సన్న బియ్యం పంపిణీ చేశారు. సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కానుంది. వచ్చే నెల నుంచి బియ్యంతోపాటు ప్రత్యేక రేషన్ బ్యాగులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా చౌక ధరల దుకాణాల డీలర్లు ఆందోళనబాట పడుతున్నారు. సోమవారం అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు, జిల్లా పౌరసంబంధాల అధికారులు, ఆర్‌డీవోలకు రేషన్ డీలర్లు వినతిపత్రాలు సమర్పించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.**అప్పులు తెచ్చి మరీ :** హైదరాబాద్ ఎర్రమంజిల్ పౌరసరఫరాల భవన్ ఎదుట చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. 5నెలలుగా చెల్లించాల్సిన కమీషన్, గన్నీ బ్యాగుల బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. 3 నెలల బియ్యం ఒకేసారి ఇచ్చే సమయంలో ఇబ్బందులను అధిగమించి పంపిణీ ప్రక్రియ విజయవంతం చేశామన్నారు. అప్పులు తెచ్చి మరీ దుకాణాల అద్దె చెల్లించాల్సి వస్తోందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకారం కమిషన్ పెంపు సహా ఇతర హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

### రేషన్ షాపుల బందు ప్రకటిస్తాం



తాము ఎంతో కష్టపడి మూడు నెలల రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేశామని రేషన్ డీలర్లు అంటున్నారు. తాము చేసిన కష్టానికి ప్రతిఫలం కావాలని అడుగుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు 5 నెలల సొమ్ము సుమారుగా రూ.100 కోట్లు పెండింగ్‌లో ఉంటుదని పేర్కొన్నారు. ప్రభుత్వం దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టినటువంటి గౌరవవేతనం, కమిషన్ పెంపు వంటి అంశాలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని గుర్తుచేశారు. తమ డిమాండ్లు పరిష్కరించని పక్షంలో తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపుల బందు ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తికి

# 51 ఏళ్ల జైలు శిక్ష

**టి మీడియా,ఆగస్ట్ 2,నల్గొండ:**

జిల్లా కోర్టు పోక్సో కేసులో సంచలన తీర్పు వెలువరించింది. నాలుగేళ్ల క్రితం జరిగిన బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 51 ఏళ్లు జైలు శిక్ష, రూ.85 వేలు జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. అలాగే బాధితురాలికి రూ.7 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఆ వ్యక్తిపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, బెదిరింపులు వంటి చట్టాల కింద శిక్షను ఖరారు చేస్తూ ఇన్?ఛార్జి జడ్జి రోజా రమణి తీర్పును వెలువరించారు.తీర్పు వివరాలు ఇలా, 2021లో బాలిక స్కూల్? అయిపోయిన తర్వాత తన స్నేహితులతో కలిసి ఇంటికి వెళ్లేందుకు బయలుదేరింది. ఈ క్రమంలో నిందితుడు మహ్మద్ ఖయ్యూమ్ బాలికను బలవంతంగా తన బండి మీద ఎక్కించుకున్నాడు. ఆ తర్వాత పట్టణ శివారు ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ విషయంపై ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆ తర్వాత ఈ దారుణం గురించి బాలిక తన కుటుంబ సభ్యులకు తెలియజేసింది. బాధిత బాలిక ఇచ్చిన సమాచారంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మహ్మద్ ఖయ్యూమ్?పై రేప్? కేసు నమోదు చేశారు. తిప్పర్తి పోలీస్? స్టేషన్?లో పోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసుపై 2022 నుంచి వాదనలు జరగ్గా తాజాగా ఇప్పుడు తీర్పు వెలువడింది.

### 51 ఏళ్ల జైలు శిక్ష

నిందితుడికి 51 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ జిల్లా పోక్సో కోర్టు తీర్పును వెలువరించింది. పోక్సో యాక్ట్? సెక్షన్?-6 కింద 20 ఏళ్లు, సెక్షన్?-366(కిడ్నాప్?) కింద 10 ఏళు ,, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్? కింద ఇంకో 20 ఏళ్లు శిక్షను విధించారు. అలాగే బాలికను బెదిరించినందుకు సెక్షన్?-506 కింద ఒక ఏడాది శిక్షను ఖరారు చేశారు. ఈ జైలు శిక్షతో పాటు నిందితుడికి రూ.80 వేల జరిమానా విధించారు. బాధితురాలికి ప్రభుత్వం నుంచి రూ.7 లక్షలు ఇవ్వడం జరిగింది. ఈ కేసు తెలంగాణలో పోక్సో యాక్ట్? కేసుల్లో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అనడం సందేహం లేదు. సెక్షన్?-43పై అందరికీ అవగాహన కల్పించాలని, దీంతో నేరాలు తగ్గుతాయని పీపీ తెలిపారు.

## 600 మంది పోలీసులు, 60 సీసీ కెమెరాలు

### ఖైరతాబాద్ గణేషుడి ఆగమనం



**టి మీడియా,ఆగస్ట్ 26, హైదరాబాద్ బ్యూరో :**

బుధవారం వినాయకచవితి పర్వదినం రోజున ఖైరతాబాద్ గణేషుడు కొలువు తీరనున్నాడు. వినాయక చవితి రోజున ఉదయం 6 గంటలకు తొలి పూజ ఉంటుంది. ఆ తర్వాత 10 గంటలకు కలశ పూజ, ప్రాణ ప్రతిష్ట చేస్తారు. ప్రాణ ప్రతిష్టకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ దిష్ణు దేవ్ వర్మ హాజరు కానున్నారు. 20 మంది సిద్ధాంతిలు కలశపూజ, ప్రాణప్రతిష్ఠ నిర్వహిస్తారు. 1954లో ఒక అడుగుతో మొదలైన ఖైరతాబాద్ వినాయకుడి ప్రస్థానం.. 60 ఏళ్ల పాటు ప్రతి ఏటా ఒక్కో అడుగు పెరుగుతూ.. ఆపై 2014 నుంచి ప్రతియేటా ఒక్కో అడుగు తగ్గిస్తూ వచ్చారు. ఖైరతాబాద్ గణేశునికి 71 ఏళ్ల చరిత్ర ఉంది. మహా గణపతి

మిగతా 2లో..

# అమరావతిలో నేచురోపతి వర్సిటీ

- త్వరలో యోగా ప్రచార పరిషత్
- వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**టీ మీడియా, ఆగస్టు 26 ,అమరావతి బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త మెడికల్ కాలేజీలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై వైద్య ఖర్చుల భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ మందులు లభించేలా చూడాలని స్పష్టం చేశారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మందులు లభించడంతో పాటు, యువతకు విస్తృతంగా ఉపాధి లభిస్తుంది.వైద్యారోగ్యశాఖ మంత్రి,

మిగతా 3లో..

# ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి

### తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ

మిగతా 2లో..

# సోషల్ మీడియాను కంట్రోల్ చేయండి

- కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశం

**టి మీడియా,ఆగస్ట్ 26,ఢిల్లీ బ్యూరో :**
సుప్రీంకోర్టు, సోషల్ మీడియాలో ప్రవర్తనను నియంత్రించడానికి మార్గదర్శకాలను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. న్యూస్ బ్రాడ్‌కాస్టింగ్ స్టాండర్డ్స్ అథారిటీ తో సంప్రదించి ఈ మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించింది. హాస్యం, సున్నితత్వం, వైకల్యం గురించిన చర్చలతో పాటు, సమగ్రమైన మార్గదర్శకాలను రూపొందించి నవంబర్‌లో సమర్పించాలని కోరింది.
సోషల్ మీడియాలో ప్రవర్తనను నియంత్రించడానికి, వివిధ రకాల కంటెంట్‌తో సహా, ప్రతిపాదిత మార్గదర్శకాలను రికార్డులో ఉంచాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. వీటిని న్యూస్ బ్రాడ్‌కాస్టింగ్ స్టాండర్డ్స్ అథారిటీతో సంప్రదించి రూపొందించాలని ఆదేశించింది. నవంబర్‌లో ఈ విషయంపై తదుపరి విచారణ జరిగే వరకు ప్రభుత్వానికి సమయం ఇచ్చింది.



“ఇటువంటి మార్గదర్శకాలను సంప్రదింపులతో రూపొందిస్తారు. ఈ మార్గదర్శకాలు ఏదైనా సంఘటనకు మొండిగా స్పందించకూడదు, కానీ భవిష్యత్తులో వచ్చే సవాళ్లను తీర్చగలంత విస్తృతంగా ఉండాలి” అని జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

**జారీ చేసిన కీలక ఆదేశాలు**

మార్గదర్శకాల ముసాయిదా తయారీలో పాల్గొనాలి, అన్ని వాటాదారుల సూచనలు, దృక్కోణాలను చేర్చాలని నిర్ధారించుకోవాలి.నిబంధనలను తొందరపడి రూపొందించకూడదు, కానీ మీడియారంగంలో అభివృద్ధిచెందుతున్నసవాళ్లను పరిష్కరించడానికి తగినంత సమగ్రంగా ఉండాలి.నవంబర్‌లో తదుపరి విచారణ జరగనుంది, మార్గదర్శకాలను సమర్పించడానికి ప్రభుత్వానికి సమయం ఇస్తుంది.

**సోషల్ మీడియా కంటెంట్ వివాదాలు**

“హాస్యం జీవితంలో ఒక భాగం, మనం మనల్ని మనం జోకులు వేసుకోవచ్చు. కానీ మనం ఇతరులను ఎగతాళి చేయడం ప్రారంభించినప్పుడు, సున్నితత్వం ఉల్లంఘన జరుగుతుంది. ఏదైనా కంటెంట్‌ను వాణిజ్యీకరించేటప్పుడు మీరు ఒక సమాజాన్ని ఉపయోగించుకోకూడదు, వారి మనోభావాలను గాయపర్చకూడదు అని జస్టిస్ బాగ్చి విచారణ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఆన్‌లైన్ కంటెంట్‌పై చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్న హాస్యనటులు, పాడ్‌కాస్టర్‌లకు సంబంధించిన పిటిషన్ల సమూహాన్ని సుప్రీంకోర్టు విచారిస్తోంది. విచారణ సందర్భంగా, హాస్యం జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అయినప్పటికీ, భారతదేశం వంటి వైవిధ్యభరితమైన దేశంలో ప్రభావితం చేసేవారు సమాజ సున్నితత్వాన్ని గుర్తుంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. సమయ్ రైనా ఇండియాస్ గాట్ లాటెంట్ షో ఎపిసోడ్ సందర్భంగా తాను చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలకు సంబంధించి యూట్యూబర్, పాడ్‌కాస్టర్ బీర్‌బైసెప్స్‌గా ప్రసిద్ధి చెందిన రణ్‌వీర్ అల్లాబాడియా ఈ పిటిషన్ దాఖలు చేశారు.స్పైనల్ మస్కులర్ అట్రోఫీ చికిత్సకు అయ్యే అధిక ఖర్చు గురించి రైనా అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ క్యూర్ %ాహీూ% ఇండియా ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్ కూడా జాబితాలో ఉంది. వైకల్యం ఉన్న వ్యక్తిని రైనా ఎగతాళి చేశాడని కూడా ఆరోపించబడింది. వికలాంగుల జీవించే హక్కు, గౌరవాన్ని ఉల్లంఘించే ఆన్‌లైన్ కంటెంట్ కోసం నిబంధనలను కూడా పిటిషన్ కోరుతోంది.

# ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి



**తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ**

**టి మీడియా,ఆగస్ట్ 26,ఢిల్లీ బ్యూరో:**
యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్? వైపు చూస్తోందని, ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూడదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలని సూచించారు. మన దేశానికి వచ్చే ఇన్వెస్టర్లు ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక అయోమయం కావాలని అన్నారు. ఇందుకోసం అభివృద్ధి ఆధారిత, సుపరిపాలన విధానాలను రూపొందించేందుకు అన్ని రాష్ట్రాలు పోటీపడాలని కోరారు. గుజరాత్‌లో రెండో రోజు పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, స్వదేశీ మనకు లైఫ్? మంత్రమని అన్నారు. డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్?లో ఎలక్ట్రానిక్స్? ఉత్పత్తి 500శాతానికి పెరిగిందని మోదీ అభినందించారు. ముఖ్యంగా మొబైల్? ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయని గుర్తు చేశారు.విద్యుత్ వాహనాల్లో బ్యాటరీ తయారీ ముఖ్యమైన అంశమని మనందరికీ తెలుసు. కొన్నేళ్ల క్రితం వరకు బ్యాటరీలను దిగుమతి చేసుకున్నాం. విద్యుత్ వాహనాల తయారీని బలోపేతం చేయడానికి భారత్‌లోని బ్యాటరీలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే 2017లో టీడీఎస్‌జీ బ్యాటరీ యూనిట్‌కు శంకుస్థాపన చేశాం. భారత్‌కు ప్రజాస్వామ్య శక్తితో పాటు జనాభా అనుకూలత ఉంది. అధిక సంఖ్యలో నైపుణ్యంతో కూడిన మానవవనరులు అందుబాటులో ఉన్నారు. భారత్‌లో పెట్టుబడి పెడితే భాగసామ్యం అయిన ప్రతిఒక్కరికీ లాభదాయకమే” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ**

అంతకుముందు మారుతి సుజుకి సంస్థకు చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఈ-విటారాను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. సుజుకీ, తొషిబా, డెన్సో సంస్థలు సంయుక్తంగా నిర్మించిన లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం హన్‌సల్‌పూర్‌లో ఉన్న మారుతి సుజుకీ కార్ల తయారీ యూనిట్‌లో మోదీ కలియతిరిగారు. ఈ-విటారాకు సంబంధించిన విశేషాలతో పాటు ప్లాంట్‌లో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికతను కంపెనీ ప్రతినిధులు మోదీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో పాటు మంత్రులు పాల్గొన్నారు. దేశీయంగా రూపొందించిన ఈ-విటారాను జపాన్ సహా 100కుపైగా దేశాలకు ఎగుమతి చేస్తామని మారుతి సుజుకీ కంపెనీ తెలిపింది. ఐరోపాలో జరిగిన ప్రదర్శనలో మారుతి సుజుకీ సంస్థ తొలిసారి ఈ-విటారాను ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ-విటారా రెండు బ్యాటరీ వేరియంట్‌లతో మార్కెట్‌లోకి అందుబాటులోకి రానుంది.

# గర్ల్ ఫ్రెండ్‌ను మెయింటేన్ చేసేందుకు వరస దోపిడీలతో హల్చల్

**టి మీడియా,ఆగస్ట్ 26,వరంగల్ :**
కమిషనర్ పరిధిలో గత నాలుగు నెలలనుండి చైన్ స్నాచింగ్స్ లు కలకలం రేపాయి.. నగర శివారులో మహిళలు ఒంటరిగా వెళ్లాలంటే వనికిపోయే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా మహిళా రైతులను టార్గెట్ చేసి వరస దోపిడీలతో హల్చల్ చేశారు. వరుస దోపిడీలు అంతర్ రాష్ట్ర దొంగలపని కావచ్చని అంతా భావించారు. కానీ పోలీసుల విచారణలో నివ్వెరపోయే నిజాలు బయటపడ్డాయి. ఎట్టకేలకు ఆ చైన్ స్నాచర్‌ను పట్టుకున్న పోలీసులు అతని వద్ద నుంచి 250 గ్రాములపైగా బంగారు పుస్తెల తాళ్ళు, 3 బైక్స్ స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. నిందితుడు హనుమకొండ జిల్లా ఎక్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన హరీష్‌గా పోలీసులు గుర్తించారు. ఇతను ఏడాది క్రితం యువతితో ప్రేమలో పడ్డాడని.. ఆమెను మెయింటైన్ చేయడానికి చేతిలో డబ్బు లేకపోవడంతో చైన్ స్నాచింగ్ చేయడం మొదలు పెట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తెలింది. ఆ బంగారు గొలుసు తాకట్టుపెట్టి కొంత డబ్బు తీసుకొని ఆ డబ్బుతో జల్సాగా తిరిగాడని.. ఆ తర్వాత అతని ఆశ



అత్యాశగా మారి.. ఇదేదో బాగుందనుకొని ఇదే వృత్తిగా ఎంచుకున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడు నాలుగు నెలల వ్యవధిలో మూడు బైక్‌లు దొంగలించి అవే బైక్స్ పై వెళ్లి చైన్ స్నాచింగ్స్‌కు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు.చైన్ స్నాచర్ హరీష్ ను అరెస్టు చేసిన పోలీసులు ఇతని వద్ద 237 గ్రాముల బంగారం, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.. నిందితుడిని మీడియా ముందు హాజరు పరిచిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్. రిమాండ్‌కు తరలించారు.. ప్రేమ వ్యవహారమే ఇతని చైన్ స్నాచర్ గా మార్చిందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికితూడి మేఘా రెడ్డి చేయూత

**టీ మీడియా, ఆగస్టు 26 ,పెబ్బేరు:**
పెబ్బేరు మున్సిపాలిటీ పరిధి లోని 1వ వార్డ్,అంబేద్కర్ నగర్ కు చెందిన యువకుడు గంధం స్వామి అనారోగ్యం కారణంగా మృతిచెందగా ఇట్టి విషయాన్ని స్థానిక జిల్లా కాంగ్రెస్ ఎస్ సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా దహన సంస్కారాల నిమిత్తం మేఘాన్న ఆర్థిక చేయూత5000 ఇవ్వగా ఇట్టి చేయూతను నేడు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆ యువకుడి కుటుంబానికి తోడ్పాటుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్ సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్ టౌన్ ఉపధ్యక్షులు గంధం సునీల్ కుమార్ కెవినయ్ కుమార్, వార్డ్ ఇంచార్జ్ అడ్డాకుల రాజు,గంధం గాంధీ ఈ సిద్ది అశోక్, గంధం ఉత్తమ్ కుమార్, గాడిముడి చిట్టెమ్మ,జానమ్మ,దేవరపల్లి ఉత్తరమ్మ,ఎద్దుల చంద్రకల కుటుంబ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## దుండిగల్ మున్సిపల్ పరిధిలో హరితహారం

**టీ మీడియా, ఆగస్టు 26, మేడ్చల్ :**
దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మున్సిపల్ అధికారులు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధికారులు మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులతో కూడా మొక్కలు నాటించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్ యు. రవీందర్, సుభాష్, పాఠశాల హెడ్ మాస్టర్ కె. నాగరాజు స్వాతిక్,అంజయ్య, నాందేవ్,ఎల్లయ్య నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

**టీ మీడియా,ఆగష్టు 26, రామగుండం ప్రతినిధి:**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ జివిఎస్ కళావతి నగర్ కు చెందిన కట్ట లత, అనారోగ్యంకు గురికాగ, రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇందిరమ్మ కాలనీకి చెందిన రావులపెల్లి సాయి శ్వేత హాస్పిటల్లో చికిత్స తీసుకొని,ఆర్థికంగా చితికిల పడ్డ ఇరు కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు గోదావరిఖని గాంధీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా, రెండు రోజుల క్రితం చెక్కులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు రావడంతో మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కట్ట లత కు, రావులపెల్లి సాయి శ్వేత, తల్లి సుమలత కు,చెక్ ను అందజేసినట్లు ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ రావడానికి కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి చెక్ లను అందుకున్న కట్ట లత,రావుల పెల్లి సాయి, శ్వేత తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



## మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ...

- అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ

**టీ మీడియా,ఆగష్టు 26,రామగుండం ప్రతినిధి :**
పర్యావరణ హిత మట్టి గణేషులనే ప్రతిష్టించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )కమిషనర్ (ఎఫ్ఎసి)జె. అరుణ శ్రీ సూచించారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేష్ విగ్రహాలను రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను ప్రోత్సహించడానికి, కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఐ బి కాలనీ లో మరుగు దొడ్డి శుభ్రం చేశారు.ఫైవ్ ఇంక్ లైన్ లో కళా జాతా ల ప్రదర్శన నిర్వహించి పరిసరాల పరిశుభ్రత,తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించడం,దోమ కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రతలపై పాటలు పాడి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**టి మీడియా ,ఆగస్టు 26, చిన్నంబావి :**
మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలో సుంకులమ్మ బోనాలు ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.గ్రామంలో జరిగిన బోలన పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజలు చిన్న పిల్లలు ఆడబిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుకులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం సుంకులమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. ఈ సంవత్సరం కూడాబోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. మన ఊరి దేవత అమ్మవారి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపారు.పంట పొలాలు పచ్చగా వుండాలని వానలు బాగా కురవాలని గ్రామ ప్రజలు సంతోషంగా వుండాలని సుంకులమ్మ తల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తక్కువ ధరకే పురాతన బంగారు నాణేలు

- రూ. 20 లక్షలు తీసుకుని నాణేలు ఎగవేత
- దాడి జరిగిందంటూ కోడి రక్తంతో డ్రామా

**టి మీడియా,ఆగస్ట్ 26, సూర్యాపేట :**
నగదు కాజేయడానికి రోజుకో కొత్త మోసంతో దుండగులు తయారవుతున్నారు. ఈ నేపథ్యంలోనే పురాతన బంగారు నాణేలను తక్కువ ధరకు అమ్ముతామని ఓ వ్యాపారిని నమ్మించి రూ.20.10 లక్షలు కాజేశారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని సోమవారం చివ్వెంల పోలీస్ స్టేషన్?లో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్ వెల్లడించారు.
పరిచయాన్ని ఆసరా చేసుకుని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సూర్యాపేట జిల్లా కేంద్రం దూరాజ్?పల్లి ఆవాసం తెల్లబండకాలనీకి చెందిన పసుపుల గణేశ్, ఓర్సు చంటి ఇద్దరూ దురాజ్?పల్లి వద్ద హెటల్ నిర్వహిస్తున్న ఆత్మకూర్? (ఎస్?) మండలం తుమ్మల పెన్?పహాడ్ గ్రామానికి చెందిన వ్యాపారి నిమ్మనగోటి వెంకటేశ్వర్లు పాత పరిచయస్తులు. ఆ పరిచయాన్ని ఆసరా చేసుకుని తమ వద్ద పురాతన బంగారు నాణేలు



ఉన్నాయని, వాటిని తక్కువ ధరకు అమ్ముతామని వెంకటేశ్వర్లుకు చెప్పారు. తనను ఒప్పించి చివరకు రూ.20 లక్షల వరకు బేరం కుదుర్చుకున్నారు. చంటి, గణేశ్?ల మాటలు నమ్మిన వెంకటేశ్వర్లు ఈ నెటల 10న రూ.5 లక్షలు అడ్వాన్స్? ఇచ్చాడు. మరుసటి రోజు మిగతా రూ.15 లక్షలు అప్పజెప్పాడు.కోడి రక్తంతో డ్రామా వీడియో : తరువాత పురాతన బంగారు నాణేలు ఇవ్వమని గణేశ్, ఓర్సులను వెంకటేశ్వర్లు అడిగాడు. అయితే ఆ నాణేలు ఇప్పుడు తమ వద్ద లేవు అని చెప్పారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తుల ముఠా తమపై దాడి చేసిందని ఆపై నగదును దోచుకెళ్లారని చెప్పారు. పైగా దానికి ఆధారంగా కోళ్లను కోసిన రక్తాన్ని పూసుకుని గాయాలైనట్లు వీడియోను రూపొందించారు. దానిని వెంకటేశ్వర్లుకు పంపించారు. రూ.20 లక్షలు కాజేసింది చాలక తరువాత మరోసారి బెదిరింపులకు పాల్పడి వెంకటేశ్వర్లు నుంచి అదనంగా మరో రూ.10 వేలు ఫోన్?పే ద్వారా రాబట్టుకున్నాడు.పోలీసులకు ఫిర్యాదు : ఈ మోసాన్ని గుర్తించిన వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్?స్పెక్టర్? రాజశేఖర్, ఎస్సై వి.మహేశ్వర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకున్నారు. ఆపై దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దీనిలో 9 మందిపై కేసు నమోదు అయ్యింది. వారిలో పసుపుల గణేశ్?, ఓర్సు చంటి, ముద్దంగుల వెంకన్న, పసుపుల సత్యంలను అరెస్టు చేశారు. మిగతా ఐదుగురు పసుపుల గణేశ్, ఓర్సు శ్రీను, ఓర్సు గోపమ్మ, పసుపుల లక్ష్మీ, ముద్దంగుల అంజలి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుల నుంచి ఫోన్?, నగదు స్వాధినం : పసుపుల గణేశ్? వద్ద రూ.9.80 లక్షలు, ఓర్సు చంటి నుంచి రూ.3.20 లక్షలు, ముద్దంగుల వెంకన్న వద్ద రూ.25 వేలతో పాటు ఒక ఫోన్?ను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఇలాంటి మోసాలను గుర్తించాలని అన్నారు. ఎవరైనా వ్యక్తులు ఇలాంటి మోసాలకు పాల్పడితే వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని డీఎస్?పీ సూచించారు.



## యూరియా పంపిణీ లో ప్రభుత్వం విఫలం

- భారాస మండల అధ్యక్షుడు సింహాచలం జగన్

**టి మీడియా,ఆగష్టు 26,ఎండపల్లి:**
రైతన్నలకు యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని భారాస పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆరోపించారు.రైతంగానికి సకాలంలో యూరియా బస్తాల పంపిణీ చెయ్యాలని రైతన్నలకు మద్దతుగా మంగళవారం ఎండపల్లి మండలం రాజారాం పల్లిలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సకాలంలో యూరియా ఎరువుల పంపిణీ చేసి రైతులను ఆదుకున్నారు అని.కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నను ఆదుకోవడంలో పూర్తిగావిఫలమైందని,రైతులకు యూరియా బస్తాల పంపిణీ చేయలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు అని ఆదుకోవాలనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోసింహాచలం జగన్,మారం జెలందర్ రెడ్డి,మైలారం సతీష్,బైకని రవీందర్,గాజుల మల్లేష్,దేవి నరేష్,గాధంభాస్కర్,రెండ్ల క్రిష్ణ,పడిదేం వెంకటేష్,రాయిల్ల శ్రీనివాస్,పడిదెం నారాయణ,బాబరాజ్,రైతులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బరితెగించిన మట్టి మాఫియా

**టి మీడియా ,ఆగస్టు 26, చిన్నచింతకుంట:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో గల శ్రీశ్రీశ్రీ గురుమూర్తి స్వామి వారి ఏడుకొండలు రాబోయే కాలంలో కనపడతాయా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టపగలే జెసిబి టిప్పర్లతో కొడుతున్న మట్టి మాఫియా శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి గుట్టకే కన్ను వేసిన మట్టి మాఫియా. గతంలో కూడా చాలా మంది నాయకులు ఈ గుట్టలను జెసిబి లతో తోగి తమ పబ్బాన్ని గడుపుకుంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం గానీ చిన్న చింతకుంట మండల అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు కూడా మౌనం వహిస్తున్నారు. ఈ మౌనం వెనుక అంతర్యం ఏమిటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులపై రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందా లేక డబ్బులకు ఆశపడి మౌనంగా ఉన్నారో తెలియడం లేదని, ప్రజలు గుసగుసలాడుతున్నారు. శ్రీ కురుమూర్తి స్వామి గుట్టలు కరిగిపోకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిది అధికారులదేనని ప్రజలు అంటున్నారు. ఈ మట్టి మాఫియా వెనుక ఎవరున్నా వారిని తక్షణమే అరెస్టు చేయాలని పరిసర గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ విషయంపై బిఎస్పి దేవరకద్ర నియోజకవర్గ సంతోష్ మాట్లాడుతూ గుట్టను తవ్వి మొరం ఎమ్మెల్యే అనుచరులు కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అక్రమ రవాణా చేస్తూ అమ్ముకుంటూ, అనుమతి లేని క్వారీలు నడుస్తున్నాయని, వాటి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశాడు.

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ

### 29న మంత్రివర్గ సమావేశం

**టి మీడియా,ఆగస్ట్ 26, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరిగే అవకాశం ఉంది. ఈ నెల 29న మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. ఆ తరువాత రోజు నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్?కు మొదటి రోజు సభలో సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లోనే ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.




## 600 మంది పోలీసులు, 60 సీసీ కెమెరాలు

### ఖైరతాబాద్ గణేషుడి ఆగమనం

వద్ద పోలీసులు భారీ బందోబస్తుతో భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో పాటు, 60 సీసీ కెమెరాలతో భద్రతా పర్యవేక్షణ చేయనున్నారు. 100 మంది ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, అంబులెన్సులు కూడా సిద్ధం చేశారు. సెప్టెంబర్ 6 సాయంత్రం వరకు ప్రతిరోజూ ఉదయం 6 నుండి రాత్రి 11 గంటల వరకు భక్తులు దర్శనం చేసే అవకాశం కల్పిస్తున్నారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తుల రద్దీని బట్టి ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ అధికారులు అంటున్నారు.రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి మింట్ కాంపౌండ్ మార్గం మూసివేసి నిరంకారీ జంక్షన్ వైపు, ఓల్డ్ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బడా గణేశ్ వైపు వచ్చే వాహనాలు ఇక్బాల్ మీనార్ వైపు, మింట్ కాంపౌండ్ నుంచి ఐమాక్స్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను తెలుగు తల్లి జంక్షన్ వైపు, మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలు తెలుగు తల్లి జంక్షన్ లేదా ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు, ఖైరతాబాద్ పోస్టాఫీసు లేన్ నుంచి రైల్వే గేట్ వైపు వెళ్లే ట్రాఫిక్ పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వైపు ట్రాఫిక్ మళ్ళించారు. నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ గార్డెన్ వైపు నుంచి వచ్చే వారు రేస్ రోడ్, ఎన్టీఆర్ ఘాట్, హెచ్ఎండీఏ పార్కింగ్, ఐమాక్స్ ఎదుట ఖాళీ స్థలం, సరస్వతి విద్యా మందిర్ హైస్కూల్ వద్ద, ఖైరతాబాద్ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలు విశ్వేశ్వరయ్య భవన్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించారు.69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో శాంతమూర్తిగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రిశక్తి సమేతుడిగా రూపుదిద్దుకుంటున్నాడు. గణపయ్యకు ఇరువైపులా పూరి జగన్నాథుడు సుభద్ర, బలరాముడి సహా లక్ష్మి సమేత హయగ్రీవస్వామి, ఖైరతాబాద్ గ్రామదేవతగా పిలువబడే గజ్జలమ్మ అమ్మవారిని తీర్చిదిద్దుతున్నారు. గణపతికి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల హెూమాలు చేస్తారు.. అదేవిధంగా కాశీ నుంచి లక్ష రుద్రాక్షలు తీసుకువచ్చి గణపతి మెడలో వేస్తారు. వినాయకుడి కళ్యాణంతో పాటు పదవి విరమణ చేసిన ప్రభుత్వ పురోహితులచే లక్ష వినాయక నామార్చన చేయనున్నారు. ఖైరతాబాద్ గణేషుడికి 60 అడుగుల భారీ చేనేత నూలు కండువా, 60 అడుగుల గాయత్రి యజ్ఞోపవీతాన్ని చేనేత కార్మికులు ప్రత్యేకంగా తయారు చేయించి సమర్పిస్తారు.

### ఖైరతాబాద్ గణేషుడి విశేషాలు..

తొలినాళ్ళో హైదరాబాద్ నగరమంతా వినాయకులను నిమజ్జనం చేసినా.. ఇక్కడ మాత్రం 20 నుంచి నెల రోజుల వరకు ఉత్సవాలు జరిగేవి.1960లో ఖైరతాబాద్ వినాయకుడిని ఏనుగుపై ఊరేగిస్తూ సాగర్‌కు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.1982లో రెండు పడవలను కలిపి వాటిపై ఖైరతాబాద్ విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్ మధ్యలోకి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.2011లో కాకినాడ సమీపంలోని తాపేశ్వరానికి చెందిన సురుచి ఫుడ్స్ నిర్వాహకుడు మల్లిబాబు 500 కిలోల లడ్డూను ఖైరతాబాద్ గణపతి చేతిలో ఉంచారు. తమిళనాడుకు చెందిన శిల్పి రాజేంద్రన్‌తో పాటు దాదాపు 150 మంది కళాకారులు మూడునెలలపాటు బృందాలుగా పనిచేసి వినాయకుడికి రూపకల్పన చేస్తారు.

# పాత లింగాల వెలుగులో చీకట్లు


- స్త్రీ నిధి డబ్బులు వాడుకున్న గ్రామ దీపిక

**టిమీడియాఆగస్టు26,కామేపల్లి:**
ఖమ్మంజిల్లా కామేపల్లి మండలంలోని పాతలింగాల వెలుగులో చీకట్లు అలుముకున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో స్వయం సహాయక సంఘాల మహిళల అవసరాల కోసం ఉపయోగపడాల్సిన స్త్రీనిధి సొమ్ము అక్రమార్కుల పాలైంది. స్త్రీనిధి రుణాలతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘ బంధాలను బలోపేతం కోసం కృషి చేస్తుండగా, మరికొంతమంది ఇదే ఆసరగా అడ్డుపెట్టుకుని సంఘ బంధాల సభ్యులకు తెలియకుండా రుణాలు మింగేస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం లోని పాత లింగాల గ్రామం లో మహిళా సంఘ బంధాలకు సంబంధించిన స్త్రీ నిధి రుణాలు, పొదుపు డబ్బులు పాత లింగాల గ్రామానికి చెందిన కొంతమంది మహిళా సంఘాల సభ్యుల శ్రీనిధి డబ్బులు రికవరీ పేమెంట్ సభ్యురాల నుంచి వసూలు చేసే మింగేశారు. అలాగే సంఘ బంధం సభ్యుల సంతకాలు లేకుండానే రూ.17 లక్షలు గోల్ మాల్ చేసినట్లు తెలిసింది. తమ సంఘ బంధం బ్యాంకు ఖాతాలో నిల్వ ఉన్న డబ్బులు తీసుకోవడానికి కామేపల్లి ఎస్బిఐ బ్యాంక్ వెళ్లిన మహిళలకు తమ బ్యాంకు ఖాతాలో నిల్వ డబ్బులు తక్కువగా ఉండటంతో ఈ బండారం బయటపడింది.

**గ్రామ దీపిక గోల్ మాల్**
పాత లింగాల గ్రామం కు చెందిన ఒక సంఘ బంధం సభ్యులకు చెందిన బ్యాంకు ఖాతాలో మొత్తం రూ. 513,0000లు, స్త్రీనిధి రుణాల డబ్బులు సభ్యురాలను నుండి వసూలు చేయగా వారి ఖాతాలో అప్పు జమకుపోవడంతో సభ్యురాలు అందరూ కలిసి ఎస్బిఐ బ్యాంకు వద్దకు వెళ్లి




సభ్యురాలు వారిగా అప్పు వివరాలు రికవరీ జమ చేసిన వివరాలు స్టేట్మెంట్ తీయగా ఇంకా రూ.17 లక్షలు రూపాయలు ఇంకా సభ్యురాళ్లపై అప్పు ఉన్నదని ఉన్నాయి. మినీ స్టేట్మెంట్ ఇవ్వాలని బ్యాంకు మేనేజర్ ను కోరగా, ఇట్టి విషయం వెలుగులోకి వచ్చింది. తాము ఎలాంటి సంతకాలు ఇవ్వలేదని, దొంగ సంతకాలు పెట్టి గ్రామ దీపిక తమ సంఘ బంధం డబ్బులను స్వాహా చేశారని మహిళ సభ్యులు లబోదిబోమంటున్నారు. మోసం చేసిన గ్రామ దీపిక ను తీసివేయాలని సంఘ బంధం మహిళలు మండల సమైక్య సిబ్బందిని అధికారిని నిలదీశారు. నెలనెల తీర్మానం పుస్తకాలు గ్రామ దీపిక దగ్గరే ఉండటం, వారే దొంగ సంతకాలు సృష్టించి, తమ డబ్బులను అక్రమ



District: Khammam | Mandal: Kamepalle
VO Name: Jyoti | SHG Name: Poojita
Date: 01-Apr-2025 To 12-Jul-2025 | Product: All

| Sno | Member Short Code/ Name | Loan Short Code | Loan Acc No | Disbursed Date | Loan Amount | Loan Out Standing | Interest | To be Paid |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 03 /Lalbi | 01 | 20211005400503 | 18-Jan-2021 | 103150 | 17096 | 57 | 17153 |
| 2 | 12/Sushmitha | 02 | 20211005400504 | 18-Jan-2021 | 103150 | 23295 | 752 | 24047 |
| 3 | 04 /Umadevi | 03 | 20211005400505 | 18-Jan-2021 | 103150 | 23184 | 853 | 24037 |
| 4 | 09/LAVANYA | 08 | 21221005400225 | 22-Sep-2021 | 103150 | 39608 | 427 | 40035 |
| 5 | 10/PULAMMA | 09 | 22231005400267 | 24-Nov-2022 | 103150 | 64712 | 2087 | 66799 |
| 6 | 04 /Umadevi | 10 | 22231005400439 | 29-Mar-2023 | 103150 | 70820 | 2604 | 73424 |
| 7 | 09/LAVANYA | 11 | 23241005400238 | 21-Nov-2023 | 103150 | 83119 | 859 | 83978 |
| 8 | 13/Poojitha | 12 | 23241005400239 | 21-Nov-2023 | 103150 | 83590 | 2696 | 86286 |
| 9 | 13/Poojitha | 13 | 24251005400228 | 03-Jan-2025 | 102920 | 100195 | 3231 | 103426 |
| 10 | 10/PULAMMA | 14 | 24251005400229 | 03-Jan-2025 | 102920 | 100195 | 3231 | 103426 |
| 11 | 12/Sushmitha | 15 | 24251005400230 | 03-Jan-2025 | 102920 | 100195 | 3231 | 103426 |
| 12 | 04 /Umadevi | 16 | 24251005400231 | 03-Jan-2025 | 102920 | 99730 | 3667 | 103397 |
| 13 | 09/LAVANYA | 17 | 24251005400296 | 27-Jan-2025 | 102920 | 101556 | 1570 | 103126 |
|  | Total: |  |  |  | 1339800 | 907295 | 25265 | 932560 |

మార్గంలో తీసుకున్నారని మహిళా సంఘ బంధం సభ్యులు వాపోతున్నారు.

**సమైక్య ,సెర్ప్ సిబ్బందికీలకం**
మహిళా సంఘ బంధాలకు చెందిన డబ్బులు, వారికి ఇచ్చిన స్త్రీనిధి రుణాలను వారికి తెలియకుండా కాజేయడంలో కామేపల్లి అజంతా మండల సమైక్య చెందిన విభాగంలోని కొంతమంది అధికారులు, సిబ్బంది కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. సభ్యుల తీర్మానం పుస్తకాలు మీ వద్ద ఉంచుకోవాలని మండల సమైక్య ఏపీఎం, విభాగం అధికారులే ఆ గ్రామ దీపికకు సూచించనట్లు తెలిసి, వారి సూచనల మేరకు గ్రామ దీపిక ఈ తరహా గోల్ మాల్ కు పాల్పడినట్లు మహిళా సంఘ బంధాల సభ్యులు ఆరోపిస్తున్నారు.

**బయటకు రాకుండా ప్రయత్నం.**
స్వాహా చేసిన ఆర్పీలను కాపాడడం కోసం మండల సమైక్య అధికారులు గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. శ్రీనిధి డబ్బులు గోల్ మాల్ వ్యవహారం బయటకు రాకుండా నానా తంటాలు పడుతున్నారు. బాధితుల వద్దకు వెళ్లిన గ్రామ దీపిక నిజం ఒప్పుకోని, అక్రమంగా తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లిస్తామని ఒక అధికార పార్టీ నాయకుడి వద్ద సయోధ్య కుదుర్చుకున్నట్లు తెలిసింది. గోల్ మాల్ వ్యవహారం బయటకు రాకుండా బాధితుల కాళ్ల వేళ్ల పడుతున్నారు.

# బాధితుల ఫిర్యాదులపై స్పందించాలి...

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**టీ మీడియా,ఆగష్టు 26, రామగుండం ప్రతినిధి:**
ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో ప్రజలు,బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు,పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్,సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఏవిదంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి,పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు,అనుమానితులు, కేడీ, డిసిలు,మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన



పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి,ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు,మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

**టీ మీడియా,ఆగస్టు 26,రామగుండం ప్రతినిధి :**
అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్విరామంగా నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం గోదావరిఖని రమేష్ నగర్ కు చెందిన కాసిం అనే నిరుపేద ముస్లిం కుటుంబానికి,ఆ యొక్క ధీన గాదను తెలుసుకున్న అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు,25కిలోల రైస్ బ్యాగ్,నిత్యావసర సరుకులు అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ దాత అందె ప్రశాంత్,సహకారంతో అందజేయడం జరిగింది. ఈ నెల నుంచి ప్రతి నెల ఈ కుటుంబానికి అమ్మ పరివార్ సంస్థ పక్షాన నిత్యవసర సరుకులు అందజేస్తామని అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు,సభ్యులు, ప్రతినిధులు,అమ్మరాజు, మసూద్,రవి,కరణ్,తదితర సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.






## మట్టి వినాయక పంపిణీ చేసిన ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్

**టీ మీడియా, ఆగస్టు 26, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ దేవి నగర్ లో కల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు , ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున చైర్మన్ మరియు ఫౌండర్ సొంటి రెడ్డి పున్నా రెడ్డి విద్యార్థులకు మట్టి గణపతి లను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని మనమందరం మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయాలని దానివల్ల పర్యావరణం కాపాడ పడుతుందని విద్యార్థులకు సూచించారు. అంతేకాక ఈ మట్టి విగ్రహాలను పెట్టడం వల్ల వాటి తయారీ లో ఎటువంటి రసాయనాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి హానికరమైనవి లేనందువల్ల పర్యావరణానికి మనమెంతో మేలు చేసిన వారం అవుతామని, జల కాలుష్యం నుండి పశువులను, పక్షులను కాపాడిన వారమవుతామని బోధించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య రెడ్డి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ

**టీ మీడియా ,ఆగస్టు 26, ఆత్మకూరు :**
వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ప్రజలకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ,నీటి కాలుష్యం నివారణ, రసాయన రంగులతో చేసిన విగ్రహాలను నదులు, చెరువులు, సముద్రాలలో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం జరుగుతుందని మట్టి విగ్రహాలను నీటిలో కరిగించడం వల్ల ఎలాంటి కాలుష్యం ఉండదు, ఎందుకంటే అవి సహజమైనవని,మట్టి విగ్రహాల తయారీకి ఎలాంటి హానికరమైన పదార్థాలు వాడరు. ఇవి ప్రకృతి సిద్ధంగా లభించే మట్టితో తయారు చేయబడతాయి. వీటిని నిమజ్జనం చేసినప్పుడు అవి మట్టిలో కలిసిపోయి భూమికి ఎలాంటి నష్టం కలిగించవు. ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలు ఉంటాయనిమట్టి వినాయకుడిని పూజించడం అనేది మన పురాతన సంప్రదాయంలో భాగం. ఇది పర్యావరణ హితమైన పద్ధతులను ప్రోత్సహించడమే కాకుండా, మన పూర్వీకులు అందించిన వివేకాన్ని, సంస్కృతిని తెలియజేస్తుంది. మట్టి విగ్రహాలను కొనుగోలు చేయడం వల్ల స్థానికంగా ఉండే కుమ్మర్లు, ఇతర చేతివృత్తుల వారికి ఆర్థికంగా సహాయం చేసినట్టు అవుతుంది. ఇది వారి వృత్తిని కొనసాగించడానికి, అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుంది. మట్టి వినాయకుడిని పూజించడం వల్ల మనం పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా, మన ప్రకృతిని, సమాజాన్ని కూడా గౌరవించినట్టు అవుతుందని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ చికినే. శశిధర్ తెలిపారు.






## బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదు

**టీ మీడియా, ఆగస్టు 26, మేడ్చల్:**
100 ప్రోగ్రాం లో భాగంగా, మంగళవారం రోజు మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని పబ్లిక్ టాయిలెట్స్ ను సందర్శించడం జరిగింది, దుండిగల్ మున్సిపాలిటీ ఓడిఎఫ్ ం పరిధిలో ఉన్నది కావున, బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదు, అందరూ పబ్లిక్,షీ టాయిలెట్ లనే వాడాలి, బహిరంగ మల మూత్ర విసర్జన చేసినచో వారికి జరిమానా విధించబడునని అన్నారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, హార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు నుంచి రేఖా గుప్తా

- దేశంలోని సీఎంలపై జరిగిన దాడులు

**టి మీడియా,ఆగస్ట్ 26,ఢిల్లీ బ్యూరో:**
ఢిల్లీ సీఎం రేఖా గుప్తా సివిల్ లైన్స్‌లోని తన అధికారిక నివాసంలో 'జన్ సున్ వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఆమెపై ఇటీవలే దాడి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు ముఖ్యమంత్రికి పత్రాలను అందిస్తూ ఆమెపై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. అలాగే సీఎంను చెంపదెబ్బ కొట్టి, ఆమెను వెనక్కి తోసేయడానికి యత్నించాడు. తక్షణమే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకొని నిందితుడిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచనలంగా మారింది. ఈ క్రమంలో కట్టుదిట్టంగా భద్రత ఉండే ఈ ముఖ్యమంత్రిపై దాడి జరగడం ఇదే మొదటిసారినా? దేశంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రులపై జరిగిన దాడులు ఎన్ని? ఎవరెవరిపైఅటాక్ జరిగింది? ఆ విషయాలు తెలుసుకుందాం.

**కేజ్రీకి చెంపదెబ్బ**
2019 ఏప్రిల్ 5న ఢిల్లీ అప్పటి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్?పై దాడి జరిగింది. న్యూఢిల్లీలోని మోతీ నగర్‌లో ఓపెన్ టాప్ జీపులో రోడ్ షో చేస్తుండగా ఓ దుండగుడు వచ్చి అరవింద్ కేజ్రీవాల్?ను చెంపదెబ్బ కొట్టాడు. దీంతో ముఖ్యమంత్రి బ్యాలెన్స్ కోల్పోయారు. జీపు నుంచి కింద పడిపోతుండగా మద్దతుదారులు ఆయనను పట్టుకున్నారు. ఈ దాడిలో నిందితుడుని సురేశ్ (33)ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు కైలాశ్ పార్క్‌లో విడిభాగాల వ్యాపారి అని గుర్తించారు.



**సీఎం ముఖంపై కారం**
2018 నవంబరు 20న కేజ్రీవాల్?పై దాడి జరిగింది. అనిల్ శర్మ అనే వ్యక్తి ఢిల్లీ ముఖ్యమంత్రికి ఒక లేఖ అందజేశాడు. ఆ తర్వాత ఆప్ అధినేత పాదాలను తాకడానికి కిందికి వంగాడు. ఆపై వెంటనే తన వెంట తెచ్చుకున్న కారం పొడిని కేజ్రీ ముఖం విసిరాడు. వెంటనే నిందితుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన ఢిల్లీ సచివాలయం లోపల జరిగింది.

**సీఎంపై షూ విసిరిన వ్యక్తి**
2016 ఏప్రిల్ 9వ తేదీన ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా సరి-బేసి పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతున్నట్లు మీడియా సమావేశంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆ సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రిపై వేద్ ప్రకాశ్ అనే వ్యక్తి షూ విసిరాడు. వెంటనే పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత కోర్టులో ప్రవేశపెట్టారు.

**కేజ్రీవాల్ కారుపై దాడి**
2016 ఫిబ్రవరి 29న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్?పై దాడి జరిగింది. పంజాబ్?లోని లూథియానాలో కేజ్రీవాల్ కారుపై ఇనుప రాడ్లు, కర్రలతో కొందరు దాడి చేశారు.

**కేజ్రీపై సిరా దాడి**
2016 జనవరి 17న కేజ్రీవాల్?పై భావన ఆరోరా అనే మహిళ సిరా చల్లి నిరసన తెలియజేసింది. ఢిల్లీలో ఛత్రసల్ స్టేడియంలో సరి-బేసి వాహన విధానం విజయవంతం కావడంపై ప్రజలకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో సీఎం ప్రసంగిస్తుండగా, వేదికకు దగ్గరగా వెళ్లిన భావనపై సిరాతో దాడి చేసింది. ఈ దాడి బీజేపీ కుట్రలో భాగమని ఆప్ అప్పట్లో విమర్శించింది.

**అలిపిరిలో చంద్రబాబుపై దాడి**
2003 అక్టోబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడిపై అలిపిరి వద్ద దాడి జరిగింది. తిరుమల ఘాట్ రోడ్డులో సాయంత్రం 4.15 గంటలకు సీఎం చంద్రబాబు వాహన శ్రేణిని చేసుకుని పీపుల్స్ వార్ గ్రూపు మందుపాతర పేల్చింది. ఈ ప్రమాదంలో సీఎం చంద్రబాబు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పుత్తూరు ఎమ్మెల్యే ఆర్. రాజశేఖర రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కూడా ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని హుటాహుటిని అధికారులు ఆస్పత్రికి తరలించారు.

**పంజాబ్ సీఎం మృతి**
సిక్కులకు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరిగిన ఆందోళనల్లో భాగంగా 1995లో చండీగఢ్ సచివాలయం ముందు జరిగిన పేలుడులో అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మరణించారు. ఈ ఘటనలో ఆయనతో పాటు మరో 16 మంది కన్నుమూశారు. ఈ పేలుడులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బల్వంత్ సింగ్ రాజోనా ప్రమేయం ఉన్నట్లు రుజువు కావడంతో 2007లో అతడికి ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష వేసింది. గత రెండు దశాబ్దాల నుంచి రాజోనా జైలులో ఉన్నాడు.

# వైద్య విద్యార్థులకు చేదు అనుభవాలు

- నరకం చూస్తున్న జూనియర్లు

**టి మీడియా,ఆగస్ట్ 26, నిజామాబాద్**
కష్టపడి వైద్య విద్యలో ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులకు చేదు అనుభవాలు తప్పడం లేదు. సాధారణంగా కాలేజీల ప్రారంభ సమయంలో ఇలాంటి ర్యాగింగ్?లు జరుగుతుంటాయి. కానీ ఇక్కడ దాదాపు నాలుగేళ్ల పాటూ తమ సీనియర్ల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీలో సీనియర్?, జూనియర్? విద్యార్థుల మధ్య ర్యాగింగ్? భూతం బయటకు వస్తోంది. ఇలాంటి విష సంస్కృతి విద్యార్థుల మధ్య చిచ్చుపెడుతోంది. జూనియర్లను వేధించాలన్న సీనియర్ల పైశాచిక ఆనందం వారి జీవితాలను నాశనం చేస్తోంది. అంతేకాదు వారి ప్రాణాలు హరిస్తోంది. చివరికి తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకునే తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతుంది. ఇటీవల నిజామాబాద్? జిల్లా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలో బాధిత ఎంబీబీఎస్? విద్యార్థి ఆవేదన ఇదే స్పష్టం చేస్తోంది. కొంతమంది సీనియర్లు సహ విద్యార్థులను భయాందోళనకు గురి చేయడం మిగతా వారిపై ప్రభావం చూపుతోంది. దీని అంతటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణంగా కనిపిస్తోంది. మరి కొత్తగా చేరిన వారి పరిస్థితేంటి? : నిజామాబాద్? ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్? నాలుగో సంవత్సరం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సీనియర్లు కొందరు ర్యాగింగ్ చేయడం కలకలం సృష్టించింది. ఈ లెక్కన ఫస్ట్? ఇయర్?, సెంకడ్? ఇయర్? చదివే వారి పరిస్థితి ఏమిటో వేరే చెప్పక్కర్లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వేరు వేరు ప్రాంతాల నుంచి వచ్చి చదువుతున్న విద్యార్థులు ఒకరితో మరొకరు స్నేహపూర్వకంగా ఉండకుండా, గ్రూపులుగా విడిపోతున్నారు. కాలేజీలో గొడవలు, ర్యాగింగ్?లకు పాల్పడటం పరిపాటిగా మారింది. విద్యార్థులను సమర్థంగా కట్టడి చేయాల్సిన అధికారులే ఏదైనా ఘటన జరిగితే బయటకు రాకుండా ఉండేందుకు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారు. వారు స్థానికంగా లేకపోవడంతో : ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో పర్యవేక్షణ లోపం జరుగుతోంది. దీన్ని కొంతమంది స్థానిక వైద్యులు ఆసరాగా చేసుకుని అనధికారిక ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో విద్యార్థుల మధ్య గొడవలు తరచూ జరుగుతున్నాయి. ఇటీవల వైద్య విద్య సంచాలకుడు నరేంద్రకుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్‌లు కళాశాల, ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో అధికారులు అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశమైంది. ఇటీవల హాజరు విషయంలో జూనియర్‌ను సీనియర్లు కొట్టిన సమయంలోనూ ఎవరూ అందుబాటులో లేరు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అధికారులతో, యాంటీ ర్యాగింగ్ కమిటీతో పటిష్ఠ పర్యవేక్షణ కొనసాగించాలి. కాలేజీ క్యాంపస్?లోకి కొత్తగా వెళ్లినప్పుడు ఎవరికైనా కొంచెం భయంగానే ఉంటుంది. ఉన్నత విద్య కోసం ఎక్కడో దూరంగా చేరినప్పుడు స్నేహితులు, సీనియర్లతో కొత్త పరిచయాలు చేసుకోవడం ద్వారా ఆ ఒంటరితనం తగ్గిపోతుంది. అలాంటి ప్రతికూల పరిస్థితులకు అనుకూలంగా మార్చుకునేందుకు అలవాటు చేసుకుంటే కాలేజీ క్యాంపస్? లైఫ్? హాయిగా సాగుతుంది. లేదంటే సీనియర్లతో ర్యాగింగ్?కు గురవ్వాల్సి వస్తుంది.



## సాదాబైనామాల పరిష్కారానికి దారి-దరఖాస్తులకు త్వరలో మోక్షం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టి మీడియా,ఆగస్ట్ 2,హైదరాబాద్ బ్యూరో:**
భూభారతి చట్టం ద్వారా సాదాబైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మగళవారం నాడు తొలగించిందని ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. సాదాబైనామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారుప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని కానీ 2020 ఆర్ ఓ ఆర్ చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సాదాబైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు. సాదాబైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్నిరూపొందించామన్నారు. రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల , ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.


File Photo

## ట్రైనింగ్ సెంటర్ లో చేరేలా ప్రోత్సహించాలి...


- నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ

**టీ మీడియా,ఆగష్టు 26, రామగుండం ప్రతినిధి:**
ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభించే సాంకేతిక కోర్సులను ఉచితంగా అందిస్తున్న రామగుండం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో విద్యార్థులు చేరేలా ప్రోత్సహించాలని, మెప్మా ఆర్ పి లను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి ) జె.అరుణ శ్రీ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆమె మాట్లాడురు. లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ కె.ప్రసాద్వయోజన విద్యా శాఖ అభ్యాసకుల కోసం రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ శిక్షణాధికారి విద్యా సాగర్ రెడ్డి,మెప్మా టిఎంసి మౌనిక,సిఓ లు,మెప్మా ఆర్పి లు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అమరావతిలో నేచురోపతి వర్సిటీ

ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపై సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా లబ్ది పొందుతున్న 1.43 కోట్ల కుటుంబాల సంంఖ్యను 1.63 కోట్లకు పెంచేలా మార్పులు చేయాలని సీఎం సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని, దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమరావతిలో నేచురోపతి యూనివర్సిటీ: వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు హాస్పిటల్స్? రావడం కన్నా ప్రజలు అనారోగ్యం పాలవ్వకుండా ముందుగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్యంపట్ల శ్రద్ధ పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. ప్రతీ పల్లెలో మొబైల్ వైద్యసేవలు అందించాలని సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ఇన్‌క్లూజివిటీ'ఏర్పాటుకుముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు సీఎంని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌కు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని వివరించారు. సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సీఎం సూచించారు.